# శోభాదేవి

మాదిరెడ్డి సులోచన




శోభాదేవి యూనివర్సిటీ ఫస్ట్‌న బి. ఏ పాసయింది. మంచి వక్తని, ఆధునిక భావాలుగల స్త్రీ అని, ధనవంతుల అమ్మాయి అయినా గర్వం లేదని అందరూ చెప్పుకునే వారు. గర్వం ఉండకూడదు మరి! ఆమెకు వచ్చిన బహుమతుల్నీ సోషలిజమ్ పై వ్యాసం రాస్తే, మాట్లాడితే వచ్చాయి.

"నాన్నా! మనము కార్లమీద తిరిగితే కాలికి చెప్పయినా లేక తిరిగే అట్టడుగున ఉన్నవాడి గురించి ఆలోచించరేం?" అని వాదించేది.

"నేను ఆలోచించినంత మాత్రాన వారికి ఒరిగేది ఏమీలేదు వాళ్ళూ తమ గురించి ఆలోచించాలమ్మా" అనేవారు ఆయన

"ఛ... డాడీకి బొత్తిగా సోషలిజమ్ తెలియదు." విసుక్కుంది. ఆమె ఇలా ఆలోచిస్తుండగానే అమెరికానుండి, మంగాపురం భూస్వామి రామలింగం కొడుకు శ్రీకాంత్ దిగాడు, శోభను మెచ్చి మెడలో తాళి వేశాడు. ఇది తన భావాలకు గొడ్డలి పెట్టయినా అభ్యంతర పెట్టటానికి కారణం దొరకలేదు. శ్రీకాంత్ అందమయినవాడు, ఐశ్వర్యవంతుల ముద్దుబిడ్డడు. లక్ష్మీ, సరస్వతి ఒకచోట ఉండరంటారు. శ్రీకాంత్‌ను ఇద్దరూ కనికరించారు. ఇంజనీరింగ్ పాసయ్యాడు. అమెరికా వెళ్ళి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశాడు. మంచి ప్రయివేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. అతను ఉద్యోగం చెయ్యకపోయినా పరవాలేదు ఉద్యోగము పురుషలక్షణము అనుకున్నాడేమో, ఉద్యోగం చేస్తాను అన్నాడు. సరదాపడుతున్నాడని తల్లిదండ్రులు అంగీకరించారు.

వివాహమయిన వారం రోజులకు శ్రీకాంత్ వెళ్ళిపోయాడు. కన్నీటితో వీడ్కోలిచ్చే భార్యను ఓదార్చి, నెలరోజులలో రప్పించుకుంటానని చెప్పి, వెళ్ళిపోయాడు. రామలింగంగారు కూతురయినా కొడుకయినా శోభే కాబట్టి, కొడుకు టికెట్టు పంపేవరకు తమ దగ్గరే ఉండాలని కోరారు. శోభాదేవి సంతోషంగా అంగీకరించింది. ఆమె భావుకురాలు ఏదొచ్చినా పట్టటం కష్టం. నా తల్లి, తండ్రులు నన్నెంతగా ప్రేమిస్తారో ఆయన తల్లిదండ్రులు అంతేగా! అత్తమామలను శత్రువులుగా చూడటం మామూలు స్త్రీలు, మూర్ఖులు చేసేపని అనుకుంది. ఆమె

భావము గ్రహించిన రామలింగం గారు ఆనందముతో పరవశించి పోయ్యారు. కోడలంటే నెత్తిన పెట్టుకునే దేవత అతనికి. ఆడపిల్లలు లేనందున అతని భార్య శ్రీలక్ష్మికి కూడా కోడలంటే అభిమానమే.

రామలింగం గారిది పెద్ద భవంతి. వన్నెండు జతల యెద్లున్నాయి. పదిమంది జీతగాళ్ళు ఉన్నారు. గేదెలు, ఆవులు వాటిని మేపడానికి ఇద్దరు కుర్రవాళ్ళున్నారు. జీపు, డ్రయివరు వేరే ఉన్నారు. వంటామె పై పనులకు మనిషి ఉన్నారు. "మామయ్యా! మీ ఇద్దరికోసం ఇందరు మనుషులెందుకు?" వచ్చిన మర్నాడే అడిగింది. పేపర్ చదువుతున్న రామలింగం చిన్నగా నవ్వాడు.

"ఇదో చిన్న పరిశ్రమ లాంటిదేనమ్మా. ఇంతమందికి పని కల్పించామన్నమాట." అన్నాడు.

"ఐసీ..." అర్థం అయినట్టు తలాడించింది. ఫలహారాల వేళ అత్తను కూడా తెచ్చి మామగారి ప్రక్కన కూర్చునేలా చేసింది. ఆయన ముసి, ముసిగా నవ్వాడు భార్యను చూచి. ఆమె తన కోడల్ని చూచి గర్వించింది. ఫలహారం కాగానే శోభ పెరట్లోకి వెళ్ళింది. అక్కడున్న వసారాలో నల్గురయిదుగురు జీతగాళ్ళు చద్దన్నం తింటున్నారు. అది చూచిన ఆమె హృదయము భగ్గుమంది.

"అత్తయ్యా!" ఇంట్లోకి వచ్చింది.

"ఏమిటమ్మా! కాసేపు మీ మామగారితో కేరమ్స్ ఆడుకో, ఈ లోపల వంటింట్లో పని కాస్త పూర్తి చేసుకుని నేను వస్తాను" శ్రీలక్ష్మి అన్నది, వంటావిడకు సామాన్లిస్తూ.

"అదికాదత్తయ్యా, మినుములు పండించే జీతగాళ్ళకేమో చద్ది అన్నము, మనకు వడలా! షేమ్, మన దేశం బాగుపడదు." అన్నది బాధగా.

"కష్టం చేసేవారికి మనమిచ్చే నాల్గు వడలు చాలవమ్మా" శ్రీలక్ష్మి నచ్చ చెప్పాలని చూచింది.

"మీకు వారిని తనతో సమంగా చూడటం ఇష్టంలేదు. రేపటినుండి ఫలాహారాల బాధ్యత నాకు వదిలివేయండి" అన్నది.

"అలాగే" ఆమె చిరునవ్వుతో అంగీకరించింది. శోభాదేవికి యెన్నో అవకతవకలు కనిపించాయి. డ్రయివర్ రాము యెంతో మంచివాడు. మామగారు రామిగా, అంటూ అతడ్ని చిన్నచూపు చూస్తాడు. పనిమనిషి వెంకి మాత్రం, యెంత వినయం ఎంత విధేయత. అత్తగారు దాన్ని రాచి రంపాన పెడుతుందనిపించింది. తమకేం కావాలో తమకు తెలియని ఈ అమాయకులకు కనువిప్పు కల్గించాలి. ఇంట్లో ఎలాంటి మార్పులు కావాలో ఆలోచిస్తూ గడిపింది శోభాదేవి.

మర్నాడు జీతగాళ్ళు, పనిమనిషి డ్రయివరు. మాలి అందరూ ఒకే పంక్తిన కూర్చుని ఇడ్లీలు తిన్నారు. అప్పటికే నాల్గు అయ్యాయి. వారింకా అలాగే కూర్చున్నారు. వంటింట్లోకి వచ్చింది. వంటామె తీసిన మరో వాయి తీసుకువెళ్ళి అందరికి వడ్డించింది. ఆ రెండు తిని రాములు లేచాడు. అయ్యగారితో బయటికి వెళ్ళిన రాములుకు టిఫిన్లు, కాఫీలు అలవాటే. అతడిని చూచి మిగిలిన వారు తప్పదన్నట్టు లేచారు.

"పాపం! యెన్నడూ యెరగంది ఈ నాడు పెడితే అసలు తృప్తి కలగనట్టుంది. నాల్గు రోజులు తింటే అదే అలవాటవుతుంది" అనుకుని అందరికీ కమ్మటీ కాఫీ కలిపి పోసింది.

"నీయవ్వ చేదు" వెంకి మోరిలో పొయ్యటం చూచింది. ఆ మధ్యాహ్నమే కూర్చుని, తను తెచ్చిన మార్పుల గురించి ఓ నాల్గు పేజీల ఉత్తరం భర్తకు వ్రాశాక తృప్తి కల్గింది. కొన్నిసార్లు కోడలి పనులు చికాకు కల్గించినా, 'అంత దూరం వెడితే మళ్ళీ యెప్పుడు!' నిట్టూర్చేవారు. అందుకే ఏ పనిని ఆక్షేపించలేదు. సాయంత్రం శోభ మేడదిగి వచ్చేసరికి రాము మామిడికాయలు లెక్క వేస్తున్నాడు. అతని శరీరం చెమటలు కక్కుతుంది. అది భరించలేక ఫ్యాను వేసింది, యెండనపడి వచ్చాడని ఓ గ్లాసు నిమ్మరసం ఇచ్చింది.

"త్రాగుబోతు వెధవ! వాడికి నిమ్మరసమో లెక్కా?" శ్రీలక్ష్మి విసుక్కుంది.

"అది కాదత్తయ్యా' వాళ్లకు దాహము వేస్తే నిమ్మరసం లాంటివి దొరక్క, ఏదో దొరికింది త్రాగుతారు అన్నది. ఆమె మాట్లాడలేదు. ఆ రాత్రే మామగారి ముందో ప్రణాళిక ప్రవేశ పెట్టింది.

"మనకు యెక్కువగా ఉన్న పొలాలు యెలాగు సీలింగ్‌లో పోతాయి. మన క్రింద పని చేసే వారందరికి పదియెకరాల భూమి, అందరికి ఇళ్లస్థలము ఇవ్వాలి మామయ్యా" అన్నది.

"ఇవ్వవచ్చమ్మా. ఒక సంగతి యెప్పటికి గుర్తుంచుకో తేరగా వచ్చిందాని విలువ వాళ్లకు తెలియదమ్మా. మాకు కావాలి, మేము నల్గురిలా బ్రతకాలి అన్న తలపు వారికి రావాలి" రామలింగం నచ్చచెప్పాడు.

"అదంతా ధనికవర్గం చేసే అన్యాయం" అరిచింది. వాదోప వాదాలు జరిగాయి. రామలింగంగారు, అందరిని పిలిచి, కోడల్ని సంప్రదించి, ఆమె ఇవ్వమన్నట్టే పొలం, ఇళ్ళస్థలం ఇస్తానని వాగ్దానం చేశాడు. శోభాదేవి సంతోషించింది. తనలా పట్టుబడితే, ఒక సంవత్సరములో దేశమంతా సోషిలైజేషన్ అవుతుందనిపించింది.

వారం రోజులు గడిచాయి. ఆ రోజు ఉపమా గిన్నెతో జీతగాళ్లకు వడ్డనకు వచ్చింది శోభ. అందరూ ఇబ్బందిగా చూచారు. శోభ ఏమిటన్నట్టు చూచింది.

'పెద్దమ్మగార్ని పిలువండి..." రాములు అడిగాడు.

"నేను వడ్డిస్తున్నానుగా ..." అన్నది. తను విసుక్కుందా, ఏం జరిగిందని జ్ఞాపకం చేసుకుంటూ.

"మీరు కూకోండి కోడలమ్మా" మాలి సలహా ఇచ్చేడు. శోభ లోపలికి వెళ్ళి అత్తగార్ని పంపింది. ఆమె ఏం పెడుతుందో చూద్దామని పదినిమిషాల తరువాత తొంగి

## తల్లి మనసు

ఆవేదన పొందుతోంది
ఆరాటం చెందుతోంది
కన్నతల్లి కలతజెంది
చిన్నవోయి కూర్చుంది
తెలుగునాట కని పెంచి
తెలుగుమాట వినిపించి
సంస్కారం కలుగాలని
సత్పురుషుడు కావాలని
విశేషంగా డబ్బిచ్చి
విదేశాలకు పంపిస్తే
తిరిగొచ్చిన చిరంజీవి
మరియాదను పాటిస్తూ
"అమ్మా" అని నోరారా
అంటాడని ఆశిస్తే
'మమ్మీ' అని పిలిచాడు
మాతృభాష మరిచాడు.

—శేషభట్టర్

డా. పి.వి.కె. రావ్, B.A., సెక్స్ స్పెషలిస్,



వైద్యవిద్వాన్ - వైద్యాచార హస్తప్రయోగం, నరముల బల హీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్కలనము, శుక్లనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టుద్వారాకూడా చికిత్సగలదు.

రా వూ స్ క్లి ని క్

టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ ; 700.

30 దినములలో మూడు భాషలు
నేర్చుకొను పుస్తకములు

1. అశోకా ఆంగ్లేయ బోధిని *10/-*
ఇంగ్లీషు – తెలుగు 600 పేజీలు
2. హిందీ – తెలుగు స్వబోధిని *4/-*
3. తమిళ – తెలుగు స్వబోధిని *3-50*

మూడు పుస్తకముల మొత్తం రు. **17-50**
యం.వో. చేసినవారికి పోస్టేజి ఉచితం. లేనిచో పోస్టేజీ అదనము.

**బాలసరస్వతీ బుక్ డిపో,**
మద్రాస్ – 1.




# లిచెన్సా
వాడండి

## శోభాదేవి

చూచింది. అన్నము ఆవకాయ ఆవురావురు మంటూ తింటున్నారు.

"అమ్మ... యెనిమిద్దినాల సంది కడుపు మాడి పోయిందనుకో"

"అవ్వమ్మా! ఆ తిండ్లు మాకెందుకు?"

"కొత్త కోడలు బాధపడుతుందని ఊరుకున్నాము." రకరకాల మాటలు వినిపిస్తున్నాయి. శోభకు మండిపోయింది. 'ఛీ ... విశ్వాసము లేనివారు. అదే బానిస బ్రతుక్కి అలవాటు పడ్డారు...' అనుకుంది ఆరోజంతా శ్రామిక జనాన్ని మనసులో తిట్టుకుంటూ బయటికే రాలేదు.

రామలింగం దంపతులు కంగారు పడ్డారు. సిటీలో హాయిగా సినిమాలు చూస్తూ తిరిగిన పిల్ల ఒకేసారి పల్లెలో ఇన్నిరోజులుండటం చిరాకేమరి. సాయంత్రం సినిమా ప్రపోజల్ పెట్టారు. అత్తమామలతో సినిమాకు బయలుదేరింది. హాలుదగ్గర, రాములు వెళ్లి మూడు టిక్కెట్లు తెచ్చాడు.

"నీకేది ?" అన్నది శోభ.

"వాడికి డబ్బులిస్తాను. క్రింది తరగతిలో వెళ్లి కూర్చుంటాడు." అని మామగారంటున్నా వినక టికెట్టు తెచ్చుకోమని డబ్బులిచ్చింది. రాములు వెళ్లాడు.

"వాడు క్రింది తరగతిలో కూర్చుని చూస్తే వాడికో అవుట్‌లెట్ ఉంటుందమ్మా హాస్య సన్నివేశాలకు ఫ్రీగా నవ్వుతాడు, వీరోచిత సన్నివేశాలకు యెగురుతాడు. డాన్సులు వస్తే ఈలవేస్తాడు..."

"మీరన్నీ ఇలాగే చెబుతారు. అతను మన దగ్గర ఉద్యోగి. గౌరవంగా చూడాలి" అన్నది. ఫస్ట్‌బెల్ అయినా రాములు రాలేదు.

"వాడు రాడమ్మా, తొంబయి పైసల టికెట్టు కొని, రెండు రూపాయలు జేబులో వేసుకొని ఉంటాడు." అన్నది శ్రీలక్ష్మి.

"ఇంటికి వెళ్లాక, మీరు ఏమంటారోనని భయములే" అన్నది: ఆ సినిమాలో కూడా ధనవంతులు చేసే దౌర్జన్యమే చూసారు. ఆ క్షణంలో అత్తమామలు భూతాల్లా కనిపించారు. నుదుట పట్టిన చిరు చెమట తుడుచుకున్నది.

హోటల్‌కు వచ్చారు సినిమా కాగానే, డ్రయివరుకు మామగారిచ్చే రెండు రూపాయలు సరిపోతాయా, అనుకుని, కర్చీఫ్ మరిచాననే నెపంతో వచ్చి, మరో అయిదు రూపాయలు ఇచ్చింది.

వాడు సంతోషంగా సలామ్ చేసి వెళ్లి పోయాడు. ఆతరువాత తృప్తిగా భోజనము చేసింది. ఆరాత్రి ఇంటికి వస్తూనే భర్తకు ఉత్తరము వ్రాసింది.

రాముడికి లెక్కలు నేర్పుతుంది. నాడు పెట్రోలు బంకు దగ్గర వందరూపాయల నోటిచ్చి చిల్లర తక్కువ తెచ్చాడు. అది వాడి తప్పుకాదు.వాడి విద్యాహీనత అనుకుంది. ఆ రోజు నుండి వాడికి కాస్త సమయము దొరికితే చాలు లెక్కలు చెబుతుంది.

"రాముడూ! పళ్లబుట్టలు తీసుకువెళ్లి రాజారావింట్లో ఇచ్చిరా" రామలింగం గారు ఆజ్ఞాపించి పొలాలవైపు వెళ్లిపోయాడు.

రాముడు లేచాడు. నిజానికి లెక్కలంటే వాడికి తలనొప్పి వస్తుంది.

"పోదువుగానిలే. అదేం డ్యూటి కాదు కదా" అని ఇంట్లోకి వచ్చింది. ఇంట్లో యెక్కడ పని అక్కడే పడిఉంది. ఆ రోజు శుక్రవారము. శ్రీలక్ష్మి గుడికి వెడుతుంది. లేచి బయటికి వచ్చింది. యెంకి హాయిగా కూర్చుని చంటిపిల్లడికి పాలు కుడుపుతూ, యెడపిల్ల తలలో పేలు కుక్కుతుంది.

"యెంకమ్మా! ఇల్లు శుభ్రం చెయ్య లేదేం ?"

"జర చేసుకోరాదమ్మ. పోరడు ఏడుస్తున్నడు" నిర్లక్ష్యంగా జవాబు ఇచ్చింది.

"నీ పని నీవు చేయాలి. కావాలంటే సాయం చేస్తాను."

"ఏమన్నా జేసుకో. ఈ పూట పోరడు లేవనియ్యడు." దాని వైఖరికి కోపం ముంచుకు వచ్చింది. ఇంట్లోకి వచ్చి కోపంగా ఇల్లు శుభ్రం చేసింది. బయట హాల్లోకి వచ్చేసరికి, రామలింగం కూర్చునే కుర్చీలో కూర్చుని పేపర్ చేతిలో పట్టుకొని ఫ్యాన్ వేసుకున్నాడు రాములు. ఆ దృశ్యము యెందుకో సహజంగా కనిపించలేదు. విసుక్కుని తలుపు గట్టిగా శబ్దం చేసింది. అతను ఇటు చూచినా లేవలేదు.

"యెంకటేశలో మంచి సినిమా వచ్చిందట..." అన్నాడు. అమ్మగారు, శోభమ్మా అనే సంబోధనే లేదు. అక్కడ నిల్చోలేనట్టు వెనక్కు వచ్చేసింది. ఆమెకు కోపంగా, చికాకుగా ఉంది.

'కోపమెందుకు, ఒకనాడు నువ్వే వేశా

## మీకుపయోగించేపుస్తకాలు

- దైవదర్శిని :- 59 మందిసిద్ధులు, బాధలవిముక్తికి, దైవసాన్నిధ్యానికి చెప్పినదైవరహస్యాలు. రూ. 10.
- మానసికశక్తులు :- ఆకర్షణ, సమ్మోహన, కనికట్టు, దివ్యదృష్టి, మెస్మరిజం నేర్చుకొనేపద్ధతులు. రూ. 5.
- మీస్వప్నఫలితాలు :- ఈస్వప్నాలడిక్షనరీతో స్వప్నఫలితాలు సులభంగాతెలుసుకోవచ్చు. రూ. 5.
- చేతిపనులు :- సర్కారు, సంపాదనకు మీకావలసినవన్నీ సులభంగాచేసుకొనేపద్ధతులు. రూ. 5.
- ఐదువైద్యవిధానాలు :- ప్రతిరోగానికి డాక్టర్లుచెప్పిన ఇంగ్లీషు, ఆయుర్వేద, ప్రకృతి, యూనానీ, హోమియో మందులు రూ. 16-00
- జీవితరహస్యాలు :- దాంపత్యకామసూత్రాలు. రూ. 5. ■ యువతి :- స్త్రీలకు కామసూత్రాలు. రూ. 5.
- సంతానము :- గర్భంరాకుండా 70 మార్గాలు. రూ. 5 ■ రసికప్రియకథలు :- వినోదశృంగారము. రూ. 5.
- మంత్రశక్తి :- మంత్రాలమహిమవాటిసాధన. రూ. 5. ■ అద్భుతహాస్యకథలు :- నవ్వినవ్వించటానికి. రూ. 5.

1 లేక 2 పుస్తకాలకు పోస్టేజి సుమారు రూ. 4 అదనం. ఏమూడైనా లేక అంతకుమించి ఒకేసారికొంటే పోస్టు ఖర్చులుచితం. దేశసేవప్రచురణాలు, ఏలూరు-2, ఆంధ్రకువ్రాస్తే మీకావలసినవి వి.పి. పోస్టులోవచ్చును.

క్రొత్తది!

అమృతాంజన్ లిమిటెడ్‌వారి

విశిష్టమైన

# ఆముదము




శుద్ధిచేసినది.
వాసనలేనిది.

మూడు సైజులలో లభిస్తుంది:
50 మిలి
100 మిలి
200 మిలి

అమృతాంజన్ ఆముదము

OBM 3270 A TG


## శో భా దే వి

వుగా ఫ్యాన్' అని మనసు విలదీసింది. ఆమె ఇల్లు శుభ్రం చేస్తుండగా రామలింగం వచ్చాడు. ఆ వెనుక భయంగా చూస్తూ మాలి, ఈడ్చి సత్తెయ్య వచ్చాడు.

"నాదేం తప్పులేదు దొరా! మీ మాలితన పేర వ్రాసిన కాగితం తెచ్చాకే తీసుకున్నాను." అన్నాడు సత్తెయ్య.

"ఏరా వెధవా! ఇల్లు కట్టుకోరా అని స్థలం ఇస్తే అమ్మకానికి పెడతావా?" రామలింగం మాలిని చెడా, మడా తిట్టేశాడు.

"అప్పు శాన అయినద్దొరా..."

"మళ్ళీ తిరుగ తన్నాలి వెధవను. ఆ వంద రూపాయలు నేను కడతాను" రామలింగం గారు వందరూపాయలు కట్టి, కాగితాలు తీసుకుని, మాలిని కూకలువేసి పంపించి వేశాడు. అంతవరకునింపాదిగాకూర్చున్న వెంకి బయట శ్రీలక్ష్మి చప్పుడు వింటూనే పిల్లలను కూర్చుండబెట్టి చీపురు తీసుకుంది.

అయిదారు రోజులుగా పట్నం వెళ్ళి వస్తోంది శోభాదేవి. వీసా కొరకు తిరుగుతుంది. టిక్కెట్లు వచ్చేశాయి. ఒక వారం అత్తగారింట్లో వుండి, పుట్టింట్లో మరో వారం ఉండి భర్త దగ్గరకు పోదాం అని నిర్ణయించుకుంది. చాలావరకు వౌకర్ల విషయము వదిలేసింది.

"మన తోట చూచి వద్దాము శోభా ఈ రోజు."

"అలాగే అత్తయ్యా" అన్నది. త్వరగా జడ అల్లుకుని సాయంత్రం పూట అత్త మామలు వెంట రాగా బయలుదేరారు. వారు తమ పొలాలు, పశువులను అన్నీ చూపారు.

"తోటలోకి కాస్త నెమ్మదిగా వెళ్ళుదాం శోభా. మాలిని మంచి మూడ్‌లో చూద్దువు. కల్లుకుండ వదలడు" రామలింగం నవ్వాడు.

మెల్లగా మాలి గుడిసె వైపు వెళ్ళారు. మాలి, డ్రయివర్ రాముడు; చీట్లపేక ఆడుతున్నారు. కల్లు ముంతలు దూరంగా విసిరివేశారు.

"కోడలమ్మ...బూమిప్పిస్తే అప్పు కట్టుకున్న. వచ్చింతావుకె పోయిందిరా రాములు నా బూమి..."

"నీకు భూమిచ్చిందేమో. నాకు అంతా ఇవ్వటానికి రడిరా..."

"అంతం టె...యెంతరా..."

"ఓర్నియబ్బ! ముసలోడివి బలె మజాక్

జేస్తవు వయసుల ఉన్న పిల్ల. మొగుడు సము దమవతలుందు, ఒంటరిగ ఉండ నాకు సింగల్ (సిగ్నల్) ఇచ్చిందే. పెద్దయ్యకు జడసి ఊరకున్న దొర జంకాయల ఉంటది.'

"నిజమేనంటూ! నీ అదుష్టం కూల!"

"మెల్లగ అడుగుతావు. సేన్మల తన పక్కన కూసోనాలని; అత్తమామ ఉండగానే పట్టుపట్టింది, అనుకో...!"

శోభాదేవి వినలేక పోయింది. నిలువెల్లా కంపించి పోయింది. రామలింగం రాముల్ని నాల్గు తన్నాడు పడబోతున్న కోడల్ని పట్టు కుంది శ్రీలక్ష్మి. ఇంటికి వచ్చి, రెండుగంటలు ఉపచారం చేశాక కోలుకున్నది శోభాదేవి తన ప్రక్కన ఇరువైపులా ఉన్న అత్తమామలను చూచి సిగ్గుతో తలవంచుకుంది.

"మామయ్యా..." నోరు మూతపడినట్టు ఆగిపోయింది. ఆప్యాయంగా అడిగాడు.

"ఏమిటమ్మా..."

"మీరు... మీరు... వాడు అన్నది నిజం అనుకుంటున్నారా!" అడగలేక, అడగలేక అడిగింది.

"చ...చ. ఏమిటమ్మా! యెవరో అన్న దానికి అపార్థం చేసుకోవటానికిది జీవితం, సినిమా కాదు"

"మామయ్యా!" ఆశ్చర్యంతో చూచింది.

"అవునమ్మా, నీ విశాల హృదయాన్ని, నీ భావాలను అర్థం చేసుకునే స్థాయికి వారు యెదగలేదమ్మా" అన్నాడు.

"నువ్వేం దిగులు పెట్టుకోకు, అంత సంకుచితులు యెవరులేరు" శ్రీలక్ష్మి నచ్చ చెప్పింది. తెల్లవారేసరికి శోభ మామూలుగా అయ్యింది. మామగార్కి కాఫీ తెచ్చింది.

"శోభా! నువ్వు తెచ్చుకోమ్మా."

"అత్తయ్యను రానియ్యండి, పూజ చేస్తు న్నారు" అన్నది. అతని కెదురుగా కూర్చుని.

"మనిషికి తను బాగుపడాలి అనే కోర్కె ఉన్నప్పుడు మనము చేయూతనిచ్చినా ఫరవా లేదు. అలాంటి వాడు చేయూత అవసరం లేకుండానే పైకి వస్తాడు. వీళ్లంతా ఇంకా నిదురావస్థలో ఉన్నారు. మొదట వాళ్ళు జాగ్రదవస్థలోకి రావాలి. ఇళ్ళు నువ్వు కట్టించినంత మాత్రాన సమస్యలు తీరు తాయా? మొన్న మన మాలి చేసినట్టు, అమ్ముకుని, తాకట్టుపెట్టి పబ్బం గడుపు కుంటారు." అన్నాడు తాపీగా.

"అవును, ఈ నెల రోజుల పల్లె జీవితం చూచాకా చాలా విషయాలు అర్థం అయ్యాయి మామయ్యా వారు అధికారానికి తప్ప ఆప్యాయతకు విలువ ఇవ్వరు ఆప్యా యత విలువ వారికి తెలియాలి" అన్నది.

"కొన్నాళ్ళు అధికారము క్రింద అణగి, మణిగి బ్రతికారు. ఇప్పుడు అట్టడుగున ఉన్నవాడు 'అసహాయుడు' 'వెనుకబడ్డవాడు' అనే నినాదాల చాటున తన్ను తానే వంచించు కుంటున్నాడు. మీ యువతరానికి చేతనయితే ఒక్కపని చేయండమ్మా. మనిషి పరాన్నజీవి కాదు జీవిత పోరాటంలో తనకు తానే మని షిగా నిలబడాలని, ఇన్ని పార్టీలు వస్తున్నాయి. ఏం సాధిస్తున్నాము?'

"మీరేపార్టీ మామయ్యా!" నవ్వుతూ అడిగింది శోభ.

"ఆ పార్టీ అంటేనే ఎలర్జీ నాకు మనుష్యుల్ని ఒకప్పుడు మతము పిచ్చివారిని చేస్తే, ఇప్పుడీపార్టీలు చేస్తున్నాయి. తోటి మనిషిని మనిషిగా చూడగల్గిననాడు మనము, మనుష్య వర్గానికి చెందిన వారమని నమ్మే వాడిని నేను..."

శోభాదేవి ఆలోచిస్తూ ఉండిపోయింది అతనన్న దాంట్లో యెంత నిజం ఉందని.

"నా కోసం కూర్చున్నావా! మామ య్యతో కాఫీ త్రాగవలసిందమ్మా" అన్నది శ్రీలక్ష్మి జుట్టు ముడి వేసుకుంటూ. అత్త గారిని చిత్రంగా చూచింది. నాస్తిక వాదిలా ఉండే భర్తతో, ఈ భర్తురాలు యెలా కాపురం చేస్తుందా అని.

"మీ ఇద్దరికే కాదు. నాకు పట్టుకు రావోయ్ కాఫీ?" రామలింగం కేక వేశాడు.

"మామయ్యా! మీకు నమ్మకం లేని విషయాలలో అత్తయ్య తల దూర్చడం మీకు సమ్మతమేనా!"

"చూడమ్మా, అక్కడే మనకు కాస్త విశాలదృక్పథం కావాలి. నీ భావాలు తెలుసు 'నన్నెన్నడూ ఆమె పూజలు చెయ్యండి, కళ్ళు పోతాయి అనలేదు ఆవిడ పూజలతో విసు గెత్తించడం గాని, హాని చేయటం గాని చూడలేదు. అందుకే నేను క్షేమించను"

### ఎందుకు?

క్రియకు ప్రతి క్రియ
వుంటుందంటారు
తిట్టుకు తిట్టు—
గుద్దుకు గుద్దు—
తగుల్తూనే వుంటాయి
కాని ఎందుకు మరి?
ముద్దుకు ముద్దు
ఇమ్మంటే మూతి
పండ్లు రాలుతాయి?

— పి. లక్ష్మణరావు


మీరు విన్నారా?

పళ్లూ, చిగుళ్ల ప్రపంచంలో ఒక క్రొత్త చమత్కారం— క్రొత్త ఫ్లోరైడ్ యుక్త ఫోర్ హాన్స్ టూత్ పౌడర్

దీనిని నియమంగా ఉపయోగిస్తే, పళ్లు బలంగా, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి

దంతవైద్యుడు సృష్టించిన ఫోర్‌హాన్స్ టూత్‌పేస్ట్ నిర్మాతలే—దీనిని కూడా ఇప్పుడు తయారుచేసారు!

ఫోర్‌హాన్స్ టూత్ పౌడరను నియమంగా ఉపయోగించారంటే, ఇంటిల్లపాదీ, పళ్ళూ చిగుళ్ళూ సర్వదా ఆరోగ్యంగా ఉంటాయి.

180 గ్రా. డబ్బా గరిష్ఠ ధర: రూ. 6.12
90 గ్రా. డబ్బా గరిష్ఠ ధర: రూ. 3.55
పన్నులు అదనం

159 F 201 TEL

అన్నాడు. ఆమె అత్తగారిచ్చిన కాఫీ అందు కుంది. పుట్టింట్లో అంతా చదువుకున్న వారే. తల్లి కోడళ్లకు కాఫీ ఇవ్వటం చూడ లేదు. ఆమె నిదురలో కూడా తను ఏమిటో గుర్తుంచు కుంటుంది.

## శో భా దే వి

"చూడమ్మ మనము ఆ వే శ ం లో, యెవరినో ఆకర్షించాలని కాక, ఆలోచనతో యెవరి నిందయినా యెదురుకోవలసి వచ్చినా ఒక మంచి చేయాలని సంకల్పించుకోవాలి... తీసుకో కాఫీ చల్లారి పోతుంది." అతను అన్న మాటలు ఆలోచిస్తూ తన ఆవేశం, ఆలో చన యెంతవరకు సమంజస మయినవని ఆలో చిస్తూ కూర్చుంది శోభాదేవి.





